నేడు 'మాతాకి చౌకి జాగరణ'

సైదాబాద్‌: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐఎస్‌సదన్‌ డివిజన్‌ వినయ్‌నగర్‌ కాలనీలోని విజయ వినాయక ఆలయ ప్రాంగణంలో ఈనెల 27న (నేడు) మాతాకి చౌకి జాగరణ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ధర్మ రక్ష ఫౌండర్‌, బీజేపీ సీనియర్‌ నాయకుడు చీకోటి ప్రవీణ్‌కుమార్‌ తెలిపారు. వినయ్‌నగర్‌ కాలనీలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ..శనివారం సాయంత్రం ప్రారంభమయ్యే కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావ్‌, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్‌: డివిజన్‌లోని పెద్దమ్మ కాలనీకి చెందిన ముత్తయ్యకు సీఎం సహాయ నిధి నుంచి రూ: 1,50000 ఆర్థిక సాయం మంజూరైంది. కాగా ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముద్దగోని సుమన్‌గౌడ్‌, ప్రతిక్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి అందజేత



విద్యాసామాగ్రితో విద్యార్థులు, ఫౌండేషన్‌ సభ్యులు

దిల్‌సుఖ్‌నగర్‌: నగరంలోని ఆరోహాస్‌ లైవ్‌ ఫౌండేషన్‌ అధ్యక్షుడు కిరణ్‌ అతడి కుమారుడు ఆరోహా పుట్టిన రోజు సందర్భంగా ఆర్‌కేపురం డివిజన్‌ చిత్రలేవుట్‌ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ. 26 వేల విలువైన విద్యా సామగ్రిని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బిందు, సీఎస్‌ రావు, రాధా, ఉషా, హరికృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న దృశ్యం

వనస్థలిపురం: సచివాలయనగర్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను కనుల పండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం 108వెండి కలశలతో అభిషేకం, మహాలక్ష్మీ హోమం, పద్మావతి అమ్మవారి సన్నిధిలో విశేష కుంకుమార్చన, శ్రీవారి కల్యాణ మహోత్సవం, యాగశాలలో శ్రీసూక్త హోమం, తిరువీధి ఉత్సవం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్‌ కె.లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి శ్రీధర్‌,సంయుక్త కోశాధికారి రామలక్ష్మి, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని జయంతి



నివాళులర్పించిన శ్రీనివాస్‌ తదితరులు

సైదాబాద్‌: మాజీ ప్రధాని మన్మోహన్‌ సింగ్‌ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌ జిల్లా వ్యవసాయ మార్కెట్‌ కమిటీ వైస్‌చైర్మన్‌ కోట్ల శ్రీనివాస్‌ కాంగ్రెస్‌ నాయకులతో కలిసి మన్మోహన్‌ సింగ్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

డీజీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం



శ్రీనివాసరావుకు చెక్కు అందజేస్తున్న డీజీ డా.సౌమ్య మిశ్రా

చంచల్‌గూడ: తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖలో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బంది ఈనెల 30న పదవి విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో చంచల్‌గూడలోని డీజీ కార్యాలయంలో శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. రిటైర్‌ కానున్న అసిస్టెంట్‌ డిప్యూటీ జైలర్‌ టి. శ్రీనివాసరావు (వరంగల్‌ డీజీ డా. సౌమ్య మిశ్రా ఘనంగా సత్కరించి వెల్ఫేర్‌ ఫండ్‌ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఐజీలు మురళీబాబు, యెర్రంశెట్టి రాజేశ్‌, అధికారి శ్రీమాన్‌రెడ్డి ఉన్నారు.

ఓల్డ్‌మలక్‌పేట్‌ శంకర్‌నగర్‌ కాలనీలోకి చేరిన మూసీ వరద



సురక్షిత ప్రాంతానికి తరలివెళ్తున్న బస్తీవాసులు



వాన..వరద

- ఆగని వర్షం..రోజంతా ముసురు
- ప్రధాన రహదారులు, కాలనీలు జలమయం
- ఇబ్బందులు పడిన ప్రజలు, వాహనదారులు



మూసారాంబాగ్‌ బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న మూసీ వరద

దిల్‌సుఖ్‌నగర్‌: రోజంతా కురిసిన వర్షానికి మలక్‌పేట్‌ జోన్‌ పరిధిలోని కాలనీలు జలమయంగా మారాయి. అటు కాలనీలు, ఇటు ప్రధాన రహదారుల వెంట వరద చేరడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

◆ నల్గొండ క్రాస్‌రోడ్డు, మలక్‌పేట్‌, చాదర్‌ఘాట్‌, దిల్‌సుఖ్‌నగర్‌ తదితర ప్రాంతాల్లోని ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్‌ స్తంభించింది.

◆ దిల్‌సుఖ్‌నగర్‌, మలక్‌పేట్‌, అక్బర్‌బాగ్‌, ఓల్డ్‌ మలక్‌పేట్‌, కాలడేర, మలక్‌పేట్‌ రైల్వే బిడ్జి, సైదాబాద్‌, ఆర్‌కేపురం, ఐఎస్‌సదన్‌ తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరడంతో కాలనీలవాసులకు అవస్థలు తప్పలేదు.

◆ ఓల్డ్‌మలక్‌పేట్‌, మార్గదర్శికాలనీ, వాసవీకాలనీ, యాదవనగర్‌లోని కాలనీల్లోని డ్రైనేజీలు పూర్తిగా పూడుకుపోయి మురుగునీరంతా రోడ్లపైనే, కాలనీల్లో ప్రవహిస్తోంది.

పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు..

ఎన్‌టీఆర్‌నగర్‌, అల్కాపురి, భగత్‌సింగ్‌నగర్‌, ఓల్డ్‌మలక్‌పేట్‌, తీగలగూడ, అక్బర్‌బాగ్‌ తదితర కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై పారుతున్న మురుగు నీటితో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌ జాం కాకుండా ట్రాఫిక్‌ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలని జీహెచ్‌ఎంసీ అధికారులు సూచిస్తున్నారు.

సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు

ఓల్డ్‌మలక్‌పేట్‌ శంకర్‌నగర్‌ తదితర కాలనీల్లోకి శుక్రవారం మూసీ వరదనీరు చేరింది. దీంతో అధికారులు బస్తీ, కాలనీవాసులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముంపు కాలనీల్లో ఎవరు ఉండవద్దని స్థానికులను సూచించారు. ముంపు ప్రాంతా ల్లో పర్యటించిన జీహెచ్‌ఎంసీ అధికారులు స్థానికులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకున్నారు.

రామ..రామ..రామ ఉయ్యాలో..

ఎల్బీనగర్‌, మలక్‌పేట్‌ నియోజకవర్గాల్లో పలుచోట్ల శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. వేదికల వద్ద పెట్టి రామ..రామ..రామ ఉయ్యాలో అంటూ ఆడిపాడారు.

–మలక్‌పేట నాగోలు



మూసారంబాగ్‌ అవంతి డిగ్రీ, పీజీ కాలేజీలో..



అనిబీసెంట్‌ ఉమెన్స్‌ డిగ్రీ కాలేజీలో..



దిల్‌సుఖ్‌నగర్‌ శ్రీసాయి డిగ్రీ, పీజీ కాలేజీలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



దిల్‌సుఖ్‌నగర్‌ ప్రగతి డిగ్రీ ఉమెన్స్‌ కాలేజీలో..



ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా నివాసంలో..

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్‌

నాగోలు: ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్‌ ఉంటుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ గుప్తా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా అన్నారు. తెలంగాణ ప్రైవేట్‌ ఉద్యోగ సంఘం ప్రైవేట్‌ టీచర్స్‌ విభాగం ఆధ్వర్యంలో సంపూర్ణ విద్యా సదస్సు, ఉపాధ్యాయ మహోత్సవ కార్యక్రమాన్ని కొత్తపేటలో శుక్రవారం నిర్వహించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ప్రైవేట్‌ టీచర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈఎస్‌ఐ, పీఎఫ్‌, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించేలా సీఎం రేవంత్‌ రెడ్డితో మాట్లాడుతానన్నారు. అలాగే ఉత్తమ విద్య నందించిన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు, ప్రైవేట్‌ టీచర్స్‌ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అజయ్‌ కార్తి కార్తీక్‌, ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్‌



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌ గుప్తా, ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా

ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్‌ రామగిరి ప్రకాశ్‌, సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్‌ ముదిరాజ్‌, శ్రీరామ్‌, కోశాధికారి నాగర్జున, రాష్ట్ర సెక్రటరీ డీఎం లక్ష్మణ్‌, రజనీకుమార్‌ మహిళా నాయకురాలు అనిత రామకష్ణ, అంబటి తులసీ, మాధవి, సుజాత పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలను పునరుద్ధరించాలి

సైదాబాద్‌: ప్రభుత్వ పాఠశాలల్లోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను రద్దు చేసి పాఠశాల యాజమాన్య కమిటీలను పునరుద్ధరించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక సైదాబాద్‌ మండల కన్వీనర్‌ షేక్‌ మహమూద్‌ కోరారు. ఐఎస్‌సదన్‌ డివిజన్‌ సింగరేణి కాలనీ గిరిజన భవన్‌లో శుక్రవారం నిర్వహించిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులకు పాఠశాల నిర్వాహణలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. కమిటీల ఏర్పాటు వలన విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతందన్నారు. సమావేశంలో వేదిక సభ్యులు శంకర్‌నాయక్‌, దశరథ్‌, హరి, కృష్ణగౌడ్‌, మధుసూదన్‌, రవికుమార్‌, గోపాల్‌, మహేశ్‌ పాల్గొన్నారు.

అంబులెన్స్‌ డ్రైవర్‌పై దాడి

ఇద్దరి యువకుల రిమాండ్‌



ప్రశాంత్‌



అఖిల్‌

హస్తినాపురం: అంబులెన్స్‌ డ్రైవర్‌పై దాడి చేసిన ఇద్దరు యువకులను అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో కోఠి గవర్నమెంట్‌ ఆసుపత్రి నుంచి రంగారెడ్డి జిల్లా మాడ్గుల కు బాలింతను అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. వనస్థలిపురం బీఎన్‌రెడ్డినగర్‌ దగ్గరకు రాగానే ఏపీ 40బీ 5431 నంబర్‌ గల ఇన్నోవా వాహనం అంబులెన్స్‌కు అడ్డంగా రాగా అంబులెన్స్‌ డ్రైవర్‌ వాహనాన్ని వెళ్లమని కోరాడు. దీంతో ఇన్నోవాలోని ఇద్దరు వ్యక్తులు కిందకు దిగి అంబులెన్స్‌ డ్రైవర్‌ కొర్ని యాదయ్యను బయటకు పిలిచి దాడి చేశారు. దీంతో యాదయ్య వనస్థలిపురం పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి మడావత్‌ ప్రశాంత్‌, అఖిల్‌ను అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించారు.

యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

మలక్‌పేట: యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అవంతి డిగ్రీ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ అప్పారావు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్‌ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మూసారంబాగ్‌ కాలేజీ విద్యార్థులు తేజశ్రీ ఫౌండేషన్‌ ఫర్‌ డిసేబుల్డ్‌ (హోమ్‌ ఫర్‌ ది బ్లెండ్‌) సంస్థను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్‌కు రూ. 20 వేల విలువైన నిత్యావసర సరుకులు, రూ.15 వేల విలువైన బ్రెయిలీ లిపి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్‌ అధికారి డాక్టర్‌ లోవా, కాలేజీ ఏఓ మోహన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



అందజేసిన సరుకులతో విద్యార్థులు, ప్రిన్సిపాల్‌ అప్పారావు

నేడు జీఎస్‌ఐకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మన్సూరాబాద్‌: జియోలాజికల్‌ సర్వే ఆఫ్‌ ఇండియా ట్రైనింగ్‌ ఇనిస్టిట్యూట్‌ (జీఎస్‌ఐటీఐ)కు ఈనెల 27న (నేడు) కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి రానున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవా-2025 కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు

చంపాపేట: భక్తులకు ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని కర్మన్‌ఘాట్‌ ధ్యానాంజినేయ ఆలయ ఈఓ లావణ్య పేర్కొన్నారు. ఆలయ ఆవరణలోని కేదారీనాథ్‌ హనుమాన్‌ ఆలయం దాతల సహకారంతో పూర్తయిన సందర్భంగా శుక్రవారం అర్చకులు సప్తగిరి శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రక్షాళన అనంతరం శ్రీహనుమాన్‌ (మన్యుసూక్త) హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులు సత్యనారాయణరెడ్డి, సంతోష్‌, కిరణ్‌, గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌ అర్చకులు అంబా ప్రసాద్‌శర్మ, ప్రవీణ్‌ శర్మ పాల్గొన్నారు.

నేడు సుందరాకాండ పారాయణం

ఆలయ కళావేదికపై సాయంత్రం 5 గంటలకు జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రఖ్యాత ప్రవచనకర్త కేసీ మూర్తిచే సుందరాకాండ ప్రవచనాలను నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.



హోమం చేస్తున్న అర్చకుడు సప్తగిరి శర్మతో ఈఓ లావణ్య

ఇద్దరి అదృశ్యం

హస్తినాపురం: వివాహిత అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని ద్వారకామయినగర్‌ కాలనీకి చెందిన పరిసనబోయిన భవానీ (34) ఈనెల 22న భర్త విద్యాసాగర్‌తో గొడవపడి ఇంట్లోనే పిల్లలను వదిలి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్త బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



భవానీ

మరోచోట బాలుడు..

బాలుడు అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ద్వారకామయినగర్‌కాలనీలో నివాసం ఉంటున్న కర్నాటి అశోక్‌రెడ్డి కుమారుడు క్రాంతి రెడ్డి (13) నిజామాబాద్‌ జిల్లా బోధన్‌లోని హాస్టల్‌లో ఉంటూ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. దసరా పండుగ సెలవుల కోసం ఈనెల 20 న ఇంటికి వచ్చాడు. 23న సాయంత్రం ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తండ్రి బంధువులు, స్నేహితుల గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



క్రాంతిరెడ్డి

‘అనుమతుల్లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి’



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న కరుణాకర్‌గౌడ్‌

నాగోలు: ప్రభుత్వ అనుమతుల్లేకుండా నడుపుతున్న ప్రైవేట్‌ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ క్రాంతిదళ్‌ విద్యార్థి విభాగం గ్రేటర్‌ హైదరాబాద్‌ అధ్యక్షుడు వీరమల్లు కరుణాకర్‌గౌడ్‌ కోరారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా బుక్స్‌, స్కూల్‌ యూనిఫారాలు అమ్ముతున్నారన్నారు. మరోవైపు విద్యార్థులకు కనీస మౌలిక వసతుల్లేకుండా నడిపిస్తున్నారని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ధీరజ్‌, గణేశ్‌, హర్షవర్ధన్‌, నగేశ్‌, మల్లికార్జున్‌ పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు సన్మానం

ఎల్‌బీనగర్‌: బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో రూ. 15.50 లక్షల నిధులతో పార్క్‌ అభివృద్ధి, అలాగే బోర్‌ వేయించడంతో ఆ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బీఎన్‌రెడ్డినగర్‌ కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డిని శుక్రవారం సన్మానించారు. కాలనీలో కొంతమేర నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్‌కు విన్నవించగా స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ చారి, ట్రెజరర్‌ శ్రీనివాస్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ వెంకటేశ్‌, సలహాదారు రామానాయుడు, జాయింట్‌ సెక్రెటరీ రాజు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న నాయకులు

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఎల్బీనగర్‌, మలక్‌పేట్‌ నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు.



ఆర్‌కేపురంలో దేప భాస్కర్‌రెడ్డి, నాయకులు

– ఎల్బీనగర్‌, మలక్‌పేట్‌ జోన్‌ బృందం



హయత్‌నగర్‌ సీపీఐ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సీపీఐ నేత శేఖర్‌రెడ్డి తదితరులు

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రులు

దేవీ శరన్నవరాత్రి వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం భక్తులు అమ్మవారి ఆలయాలు, మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. –ఎల్బీనగర్‌, మలక్‌పేట్‌ జోన్‌ బృందం



బాలాపూర్‌ మండలంలోని శ్రీసూర్య టౌన్‌షిప్‌ కాలనీలో..

నేడు ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ నూతన భవనం ప్రారంభం

మలక్‌పేట: అక్బర్‌బాగ్‌ డివిజన్‌లో మూసారంబాగ్‌ మెట్రోస్టేషన్‌ సమీపంలో నూతనంగా నిర్మించిన మలక్‌పేట ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ నూతన భవనాన్ని శనివారం ప్రారంభించనున్నట్లు ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌ అశోక్‌కుమార్‌ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌, ఎంపీలు అనిల్‌కుమార్‌, అసదుద్దీన్‌ ఓవైసీ, మేయర్‌ గద్వాల విజయలక్ష్మి, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్‌ బలాల, డీజీ, హైద్రాబాద్‌ సీపీ సీవీ ఆనంద్‌, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

మలక్‌పేట: మూసారంబాగ్‌ శాలివాహననగర్‌లో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకమార్చనలు చేశారు. కమిటీ ప్రతినిధి కోశిక శ్రీనివాస్‌ రావు మాట్లాడుతూ.. ఈనెల 27న పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభ్యులు బోనగిరి చంద్రశేఖర్‌, నర్సింహాచారి, జంగయ్యగౌడ్‌, రాజ్‌కుమార్‌, హనుమాన్‌, యాదయ్య, గోవింద్‌సింగ్‌, రూప్‌సింగ్‌ ఉన్నారు.